# నేను ఆఖరివాణ్ణి

## గూటూరి వెంకటేశ్వర రావు

## జి.యస్. వి. సత్యనారాయణ

నాలుగువందల కిలోమీటర్లు ప్రయాణంచేసి చంకలో బ్యాగ్‌తో ఆ యింట్లో అడుగుపెట్టిన నన్ను చూడలేనట్టు ఆమె చక్కని మొహం ఆ వైపుకు తిప్పుకుని మరలా కాజువల్‌గా చూసినట్టు చూసి ఇదేనా రావడం అంటూ అడిగింది.

నేనెందుకు వచ్చానో తెలిసి ఆమెకు నేనిష్టం లేదని ఆమె ముఖం మారిన భావాలే చెప్తున్నాయి. రంగులు మారిన ఆమె ముఖాన్ని చూసి నవ్వుకున్నాను. ఆమెకు నేను గిట్టకపోవడానికి ప్రస్తుతం నా స్థితే కారణం.

ఇంతకూ ఆమె.

నా ఏకైక వదిన.

నాకసలు ఇక్కడికి రావడం ఇష్టం లేదు. కాని అమ్మ పట్టుదల... నా భవిష్యత్ దృష్ట్యా రాక తప్పి వచ్చింది.

మంచినీళ్లు తెచ్చి నా ముందు పెట్టింది.

"అన్నయ్య ఆఫీసుకెళ్లాడా వదినా..." అడిగాను.

"అవును. ఆయనకు ఆఫీసేగా మొదటి పెళ్ళాం... " సమాధానం వ్యంగ్యం.

"రఘు, రాధిలు..."

...ధ్య మధ్యలో

...ళ్లు 'అగడాలు'

...తుళ్ల కడుపు 'పంటల' భారాలు...

...పురూపంగా పెంచి చదివించిన పెద్దకొడుకు అంది వస్తాడనుకుంటె అందకుండా వున్నాడు.

...ర్థిక బాధలతో నిర్లిప్తంగా మారిపోయి నెలకో సంతకం పెట్టి పెన్షన్ అందుకుంటున్న ఆయన్ను కాలం ఈడుస్తుందో లేక ఆయన కాలాన్ని ఈడుస్తున్నారో అర్థం కాదు.

ఇంటికి పెద్దకొడుకుగా పుట్టి ఆనందంగా తన పబ్బం గడుపుకున్న మా అన్నను నా చదువు విషయంలో సహాయం అందించమనడం ఓ హక్కు అని భావించి అమ్మ ప్రోద్బలంతో వచ్చాను.

కాసేపటికి కాఫీతో వచ్చిన వదిన్ని అడిగాను.

"వదినా... అమ్మకు బాగులేదని లెటర్ రాసాను... చూడడానికి రాలేదేం..."

"రావడానికి ఎక్కడ కుదురుతుంది... ఆయనకా ఆఫీసు పని... పిల్లలకు చదువు గొడవ... నాకు ఇంటి పని...'

...వును మరి ఎల్‌టిసిలు పెట్టి ఊళ్లు తిరిగ్గా

అప్పడాల పాకెట్లు తీసి యిచ్చాను. ఈలోగా రఘు... రాధిలిద్దరూ చిన్నాన్న అంటూ చుట్టేసారు. నాకు వాళ్లంటే ఎంతో ఇష్టం. వాళ్లకు అమ్మ యిచ్చిన సున్నుండల పాకెట్ అందించాను. భోజనాలు చేసాం.

"చదువులంటూ ఉన్నాయిగా... కాన్వెంట్ కెళ్లారు ..."

పరిస్థితులనుబట్టి మనిషికి తన 'దగ్గరి' మనిషే ఒకేలా కనిపిస్తుంటాడు. ఒక్కోసారి ఆప్యాయంగా... మరోసారి మామూలుగా... ఇంకోసారి పలకరించబుద్ధి కాదు.

ఒక అన్న... ఇద్దరక్కల తరవాత లేట్‌గా పుట్టినందుకు ఈ ప్రపంచంలో ప్రస్తుతకాలంటే నాకు కష్టాలు తప్పవు. ఇదే నా స్థితి.

ఇంటర్ పరీక్షలు బాగా రాసిన నాకు రిటైరైన నాన్న అండ చాలదు నా భవిష్యత్తు నిర్ణయించుకోడానికి.

ఇద్దరక్కల పెళ్ళిళ్లు చేసేసరికి ఆయన శక్తి ఉడిగిపోయింది. సర్వీసు రిటైర్మెంట్ అంచుల్లోకి వచ్చింది.

ఆ తరువాత

తిరిగినప్పుడు మాత్రం తగినంత తీరిక..." పైకే అందామనుకున్నాను... కాని అమ్మ....

"మామూలుగా అడుగు... వాడికీ ఇద్దరు పిల్లలున్నారు... వాడి కష్టాలు వాడివి... అక్కడ ఏ కొత్త చిన్న గొడవ పెట్టుకున్నా నామీద ఒట్టే..." అని ఒకటికి పదిసార్లు చెప్పి పంపింది.

"మూడువందలు పంపాం... అందలేదా?"

నా గుండె మరుగుతోంది.

అవును మరి... వస్తే ఆరొందలు ఖర్చవుతుంది. ముష్టి మూడొందలు పంపిస్తే సరిపోతుందనుకున్నారు. కాని అందరు వస్తే ఆమెలో కలిగే ఆనందం... పొందే సంతోషం ఆమె ఆరోగ్యానికి భాగ్యమవుతుందని గ్రహించలేవు...

ఒక కోడలిగా నువ్వామెను మర్చిపోయినా ఆనాడు జరిగింది నాకింకా గుర్తుంది. అదిప్పుడు ఇప్పటి జ్ఞానంతో చూస్తున్నాను.

నిన్ను చూడటానికి పెళ్లి చూపులకు అందరం వెళ్లాం... అప్పటికే ఒకమ్మాయికి కట్నం యిచ్చి పెళ్లిచేసిన మేము రెండో అమ్మాయికి కూడా పెళ్లి చేయాలనే అవసరంతో సహజంగానే కట్నం అడిగాం. మేము తక్కువే అడిగినా అది కూడా మీరివ్వలేనప్పుడు సంబంధం తప్పిపోతుందంటే ఏం చేసావు? మా అన్నయ్య అందాన్ని... ఉద్యోగాన్ని చూసి... మా అమ్మ మంచితనాన్ని... ఆదరణను ఆసరా చేసుకుని... ఓ 'ఆడపిల్ల'నని మరచి మా యింటికే వస్తూ... పోతూ... నీ కష్టాలతో అమ్మ మనసు కరగించి మా అన్నకు వల విసిరి పెళ్లి చేసుకున్నావు... ఏదో నామమాత్రం కట్నానికి! నిజం చెప్పాలంటే... అప్పటి నుండే మా అన్నయ్య నీ చాటుకు వెళ్లిపోయాడు... మాకు కష్టాలు ప్రారంభమయ్యాయి: అందులో మా అన్నయ్య తప్పుకూడా వుంది.

అయితే నాకు... అప్పుడు...

ఇంకా ఆ దృశ్యమే గుర్తుంది...

నన్ను అక్కున చేర్చుకుని ఎంతవరకు చదువుకుంటే అంతవరకు చదివిస్తానని చెప్పేవు.

నేడు?!

నాలో లావా మరుగుతోంది.

మా అన్నయ్య చేస్తున్న ఉద్యోగానికి మీకిద్దరు పిల్లలున్నా నన్ను చదివించడంవలన మీకే నష్టం లేదు.

ఏం మాట్లాడకుండా బ్యాగ్‌లోంచి కారం... నవమాలు అప్పడాల పాకెట్లు తీసి యిచ్చాను. ఈలోగా రఘు... రాధిలిద్దరూ చిన్నాన్న అంటూ చుట్టేసారు. నాకు వాళ్లంటే ఎంతో ఇష్టం.

వాళ్లకు అమ్మ యిచ్చిన సున్నుండల పాకెట్ అందించాను. అందరం కలిసి భోజనాలు చేసాం.

పిల్లలు స్కూలు కెళ్లిపోయారు.

నాలో రగులుతున్న కార్చిచ్చున్నా వదినతో మామూలుగానే మాట్లాడాను. తప్పదు కాబట్టి. ముఖ్యంగా నా చదువంటే ఇంట్రస్ట్ కాబట్టి.

పిల్లలు స్కూలునుండి వచ్చి మరలా ట్యూషన్‌కి వెళ్లిపోయారు. వారితో గడపడానికే తీరిక చిక్కలేదు. మళ్లీ వాళ్లు వచ్చేసరికి రాత్రి ఏడయింది.

వాళ్లను తీసుకుని మేడమీదికెళ్లాను. వాళ్ల కబుర్లు తన్మయత్వాన్ని కలిగిస్తాయి.

ఆ సమయంలో నా మనసుకు రిలీఫ్ కలిగించే వారి మాటలు వినవివ్వకుండా వారి సాన్నిధ్యంలో కాసేపు గడపనివ్వకుండా వదిన వచ్చి తీసుకెళ్లిపోయింది. చదువనే మిషతో.

అన్నయ్య వచ్చేసరికి తొమ్మిదయింది.

ఆ కబుర్లు... ఈ కబుర్లు అయ్యాక నేను కదిపాను.

"ఇప్పుడు ఇంకా పైపై చదువులు... డిగ్రీలంటే లైఫ్‌లో సెటిల్ కావడానికి చాలా టైమ్ పడుతుంది. మన ఇంటి పరిస్థితి దృష్ట్యా వెంటనే నీకు జాబ్ అవసరం కదా. డిగ్రీయే కావాలంటే ప్రయివేట్‌గానైనా చదువుకోవచ్చు. మన ఊర్లో వున్న బిస్కట్ల ఫ్యాక్టరీలో క్లర్క్ పోస్టు ఓ రెండునెలల్లో ఖాళీ అవుతుందట. నాకు తెలిసిన అతను వున్నాడు. యిస్తానని కూడ చెప్పాడు

మూడువందల వరకు యిస్తారు... ఏమంటావ్?" అంటూ నా ముఖం కేసి చూసాడు.

ఏమంటాను?!

మనసులోపల మారుమూల ఎక్కడో సన్నగా బాధ తన్నుకొచ్చి కనుల సంద్రంలో ఒక కన్నీటి కెరటం చెలియలి తీరాన్ని దాటింది.

నా భవిష్యత్తును ఈ చిన్న వయసులోనే నిర్ణయిస్తున్నాడు. ఆ ఉద్యోగంలో చేరితే నా బాధ ఉండదు. ఈ లేత వయసులోనే గుమాస్తా గిరి గీస్తున్నావు... ఆనాడే ఒకప్పుడు నాన్నగారు నన్ను నియంత్రిస్తే నేడు ఈ ఎత్తున ఉండేవాడినా?

ఇంకా ఎక్కువ చదువులు చదవాలనే అభిలాష అందలం ఎక్కిపోయింది.

నా గుండె కుతకుతలాడుతోంది.

నా నిర్ణయం అక్కడేం చెప్పదల్చుకోలేదు. ఒకటి అనుకున్నాను. చదువుకోవాలనే పట్టుదల... తెలివి ఉంటే చాలు... ఏ సమస్యలు అడ్డురావు... ఇంటి దగ్గర నిర్ణయించుకోదల్చుకున్నాను... నా భవిష్యత్తును.

ఆ ఆత్మ విశ్వాసం... నమ్మకం నాకు నాపై ఉన్నాయి.

తమకంటూ ఓ స్థానం... స్వతంత్రం వచ్చేసరికి తమ పరిధుల్లోనే స్వార్థంగా బతికేస్తూ.... 'వ్యక్తిత్వంతో ఆలోచించని' వీరినేమనాలి?

ఆ రాత్రి నిద్రపోవడానికి చాలా శ్రమపడాల్సి వచ్చింది.

ఉదయం నేను లేచేసరికి టి.వి.లో హిందీ వార్తలు వస్తున్నాయి.

ఆరోజు పేపరు పట్టుకుని ఓ మూల చూస్తున్నాను.

పిల్లలిద్దరూ స్కూలుకెళ్ళిపోయారు.

నా పనులు పూర్తయేసరికి అన్నయ్య ఆఫీసుకు బయలుదేరుతున్నాడు.

"నేను పదిగంటల బస్సుకు వెళుతున్నానన్నయ్యా.." చెప్పాను.

"అదేంటి? రెండు రోజులుండి వెళ్లు..." అన్నాడు స్కూటర్ స్టార్ట్ చేస్తూ.

"అమ్మకు కూడ ఒంట్లో బాగుండడం లేదు కదా... వెళతాను" చెప్పాను.

ఇక్కడ ఇంకా ఉండటం నాకిష్టంలేదు.

వదినతో కూడా చెప్పి బ్యాగ్ తీసుకుని బయల్దేరా ను ఆ ఇంటినుండి... ఓ బద్దలవని అగ్నిపర్వతం లా.

రఘు రాధలను కలవాలని కాన్వెంట్ మీదుగా బయలుదేరాను. ఇంటర్‌వెల్ ఇచ్చినట్టున్నారు. ఇద్దరూ ఆటలు ఆడుకుంటుంటే పిలిచాను.

పరిగెత్తుకుంటూ వచ్చి నన్ను చుట్టేసారు.

"చిన్నాన్న అప్పుడే వెళ్లిపోతున్నావా" అంటూ ఏడుపు ముఖం పెట్టింది రాధ.

"తప్పదమ్మా వెళ్లాలి..." అన్నాను.

"నాన్నమ్మకు ఒంట్లో బాగులేదట కదా... నేను పెద్దయ్యాక పెద్ద డాక్టర్నయి... నాన్నమ్మను చూస్తానని చెప్పు..."



రఘు అంటుంటే నా కళ్లు చెమర్చాయి.

"ఈసారి సెలవులకొచ్చినపుడు అపుడు బోలెడు కబుర్లు చెప్పుకోవాలి. నాన్నమ్మకు తాతయ్యకు నా ముద్దులు చెప్పు..."

"అలాగే... ముందు మీరు బాగా చదువుకోవాలి.. . బెల్ కొట్టారు.. వెళ్ళండి" అన్నాను వాళ్లను వదల్లేక వదలుతూ...

"అలాగే చిన్నాన్న..."

టాటా చెప్పి... బాధతో... బరువుగా బస్టాండ్‌వైపు అడుగులు వేస్తుంటే... ఎందుకో నా మనసు అనుకోకుండా ఉండలేకపోయింది...

తండ్రి గర గర...

తల్లి పీచు పీచు...

బిడ్డలు... రత్న మాణిక్యాలు.

*